భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

10, డిసెంబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

# ఆదోని జిల్లా ఏర్పాటు కోసం JAC బంద్‌కు టిడిపి మద్దతు



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: ఆదోని జిల్లా ఏర్పాటుకు జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు తెలుగుదేశం పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఆదోని ప్రజల దీర్ఘకాల డిమాండ్ నెరవేరాల్సిన అవసరం ఉందనితెలుగుదేశం పార్టీ వ్యాఖ్యానించారు. పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు పలువురు నాయకులు రోడ్లపైకి వచ్చి బంద్‌కు సంఘీభావం తెలిపారు. యువ నాయకులు భూపాల్ చౌదరి, సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడు ముందుండి కార్యకర్తలను సమన్వయం చేశారు. ఆదోని జిల్లా ఏర్పాటే ప్రాంత అభివృద్ధికి భవిష్యత్తుకు అత్యవసరమని వారు పేర్కొన్నారు. బంద్‌ను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడం కోసం టిడిపి శ్రేణులు చురుకుగా పాల్గొన్నాయి. ప్రజలు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలపడంతో బంద్‌కు విస్తృత స్పందన లభించింది. ఆదోని జిల్లా సాధన వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

© 2025 Bharath Samachar